క్లుప్తంగా

నేడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాక

వేంపల్లె : నేడు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు వేంపల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

కమలాపురం : అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8వ తేదీ నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనువాసులురెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సమస్యల సాధనకు డిసెంబర్ 8వ తేదీ నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

పులివెందుల రూరల్ : అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం పులివెందుల ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకురాలు మాట్లాడుతూ అంగన్‌వాడీ వేతనాల పెంపు, పింఛన్లను వెంటనే అమలు చేయాలన్నారు. డిసెంబర్ 8 నుంచి నిర్వహించే నిరవధిక సమ్మె నోటీసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల సీఐటీయూ అంగన్‌వాడీ అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా, మండల నాయకురాలు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు


వేంపల్లెలో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

వేంపల్లె : పంచాయతీ పరిధిలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక రాజారెడ్డి వీధి, గౌరినగర్, కాపు వీధి, పాత పట, కతీబ్ వీధి తదితర ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించామన్నారు. కొన్నిరోజులుగా దోమలవల్ల చాలామందికి విష జ్వరాలు ప్రబలుతుండటంతో చర్యలు తీసుకున్నామన్నారు. పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా సిబ్బంది నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

వేముల : ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి మహిళలకు సూచించారు. సోమవారం స్థానిక శక్తి ఇండేయన్ గ్యాస్ ఆవరణలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచితంగా గ్యాస్, స్టవ్‌లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, ఇండియన్ గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయోలా పాల్‌టెక్నిక్ విద్యార్థి ప్రతిభ


ముస్తకీమ్ పఠాన్‌కు బహుమతిని అందిస్తున్న కళాశాల యాజమాన్యం

పులివెందుల టౌన్ : మదనపల్లె విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన టెక్నికల్ ఫెస్ట్‌లో పులివెందుల లయోలా పాల్‌టెక్నిక్ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ముస్తకిమ్ పఠాన్ సంచలనం సృష్టించాడు. కళాశాలలో నిర్వహించిన ప్రాజెక్టు ఎక్స్‌పో, కోడ్ డిబగ్గింగ్, టెక్నికల్ క్విజ్, టిడ్స్ టాక్‌లలో ప్రథమ బహుమతి సాధించగా.. జామ్, టెక్ డిబేట్‌లలో రెండవ బహుమతి గెలుచుకున్నాడు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఫాదర్ బి ట్రో, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.

భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

ప్రొద్దుటూరు క్రైం : ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరారు. ప్రొద్దుటూరులోని న్యాయవాదులు సోమవారం కోర్టు ప్రాంగణం నుంచి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూహక్కు చట్టంతో రైతులు, సామాన్య ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. భూ సమస్య వచ్చినప్పుడు కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా తహశీల్దార్ పరిధిలోనే పరిష్కరించుకునేలా చట్టాన్ని తెచ్చారని చెప్పారు.

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


కమలాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


జమ్మలమడుగులో వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కమలాపురం : సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, కరోనా సమయంలో సైతం సంక్షేమ, అభివృద్ధి పథకాలను పరుగులు పెట్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం కమలాపురం-3వ వార్డు సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మారుజోళ్ల కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. కమలాపురం 3వ వార్డు సచివాలయం పరిధిలో రూ.17.8 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. అలాగే రూ. 2.85కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నాగేంద్రరెడ్డి జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, గఫార్, నిఖిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : టీడీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు, కరువు కవల పిల్లలని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి అన్నారు. పైడికాలువ గ్రామ సచివాలయం ఆవరణలో సోమవారం జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా వున్నంతకాలం కరువు విలయ తాండవం చేసిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా వున్న 4 సంవత్సరాలు సమృద్ధిగా వర్షాలు కురిశాయన్నారు. చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్‌లు ఈ ఏడాది రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించడంతో రాష్ట్రంలో ఈ ఏడాది వర్షాలు కురవక కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పైడికాలువ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.30 కోట్ల 66 లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం సంక్షేమ బోర్డును, పార్టీ జండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ చెన్నమ్మ, పార్టీ నేతలు ఓవీ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంగిరెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, రాఘవ రెడ్డి, మునీంద్రారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఈశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామ వలటీర్లు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో

వీరపునాయునిపల్లె : మండలంలోని గంగిరెడ్డిపల్లె సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసి సంక్షేమ పథకాల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, స్థానిక నాయకులు కిషోర్‌రెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : కొత్తగంగిరెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును అవిష్కరించి జెండాను ఎగురవేశారు. జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ రామతులసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : పట్టణంలోని మిస్సమ్మ బంగ్లా సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల జాబితా, వాటి మొత్తం రూ.37 కోట్లకు సంబంధించిన బోర్డింగ్‌ను, పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుప్రసాద్, బాబయ్యల కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని సురభి-1 సచివాలయం పరిధిలో మళ్లీ జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని రూ.2వేల కోట్లతో కాలేటి వాగు ప్రాజక్టును అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రాజక్టు పనులు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీబాలకృష్ణ,సింగిల్ విండో అధ్యక్షు డు సురేష్‌రెడ్డి.మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి,జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు,పార్టీనేతలు కార్యకర్తలు అభిమానులు,గృహసారథులు,వలంటీర్లు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండల వ్యాప్తంగా గ్రామాల్లో 80 శాతం కుటుంబాల వారికి ప్రభుత్వ లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలు తెలిపారు. పెద్దజూటూరు గ్రామ సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు రూ.40 కోట్ల మేర నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిదారులకు అందించామన్నారు. అనంతరం వలంటీర్లకు కిట్లను పంపిణీ చేసి జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ శివాంజలి, సర్పంచ్‌లు రామాంజనేయరెడ్డి, రామాంజనమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : రామిరెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధి పొందిన సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. మైనార్టీ కన్వీనర్ మునీర్, రామిరెడ్డిపల్లె సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రఓబుళరెడ్డి, నాగూరు మాజీ సర్పంచ్ ఓబుళరెడ్డి, సెక్రటరీ గౌరి తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మడూరు సచివాలయ పరిధిలో నిర్వహించిన ఏపీకీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో శాప్ రాష్ట్ర డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం గృహ సారథులు, వలంటీర్లు, మండల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు విశేషంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఈశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, ఎంపీపీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి గల పథకాల తేడాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాల అభివృద్ధి నిధుల బోర్డును ఆవిష్కరించి వలంటీర్లకు సర్వే కిట్లను అందజేశారు. పులివెందుల-పార్నపల్లె రహదారి వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచ్ దస్తగిరమ్మ, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని 9, 10 వార్డుల్లో నిర్వహించిన ఏపీకీ జగన్ ఎందుకు రావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజల పథకాలు ఏవిధంగా అందుతున్నాయో, ప్రస్తుత పాలనలో పథకాలు ఎలా అందుతున్నాయో ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటి వరకు కేవలం రెండు వార్డుల్లో నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు పథకాల ద్వారా రూ.41 కోట్లు ప్రజల ఖాతాలలో జమచేశామన్నారు. గతంలో నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి పనులు చేయించుకునేవారు. ఇప్పుడు ఎమ్మెల్యేనే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ సింగరయ్య, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మార్పల్ శ్రీను, కౌన్సిలర్ సలోమీ, కోఆప్షన్ సభ్యుడు లక్షుమయ్య, వేణు, హృషికేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

యర్రగుంట్ల : పట్టణంలోని 6వ వార్డు సచివాయలం పరిధిలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెన్నారోషీద్, మహమ్మద్ గౌస్, యూసోబో ఎరికల రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్, ఆర్‌ఓ గంగిరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిర్రాజుపల్లి గ్రామం పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల పరిధిలోని కసనూరు సచివాలయ పరిధిలో సోమవారం జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మల ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాలతో లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథరెడ్డి, రఘునాథరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, ప్రహ్లాదారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


పులివెందులలో జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి


వేముల : జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ


చక్రాయపేటలో మహిళలతో మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి

ఆయేషా మసీదు అభివృద్ధికి తోడ్పాటు


ఆయేషా మసీదులో ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : స్థానిక గరుగువీధిలో నిర్మించిన ఆయేషా మసీదు అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక గరుగు వీధిలో ముస్లిం మైనార్టీ సోదరులందరూ కలిసి నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదు ప్రారంభ కార్యక్రమంలో పాల్గన్నారు. ఎంపీని ఆయేషా మసీదు కమిటీ అధ్యక్షుడు మదార్ బాషాతోపాటు సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మసీదుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు షబ్బీర్‌వలి, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, ఆయేషా మసీదు కమిటీ అధ్యక్షుడు మదార్ బాషా, హజ్‌హౌస్ రాష్ట్ర డైరెక్టర్ మునీర్, షాదీఖానా కమిటీ అధ్యక్షుడు బీఎస్ షేక్షావలి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఉల్లి పంటను పరిశీలించిన శాస్త్రవేత్త


ఇందుకూరులో ఉల్లి పంటను పరిశీలిస్తున్న సైంటిస్టు డాక్టర్ రాకూర్ నాయక్

వీరపునాయునిపల్లె: వైఎస్సార్ ఉద్యానవన పరిశోధన కేంద్రం మహానంది సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాకూర్‌నాయక్ మండలంలో సాగు చేసిన ఉల్లి పంటను పరిశీలించారు. పంట సాగు చేసి మొలక రాక కొంత, మొలక వచ్చి కొంత చనిపోతున్నాయని రైతులు అధికారులకు తెలిపారు. మండలస్థాయి అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సోమవారం పాయసంపల్లె, కీర్తిపల్లె, ఇందుకూరు గ్రామాల్లో పర్యటించి పంట సాగు చేసిన రైతులతో మాట్లాడి సాగు వివరాలను సేకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉల్లి పంట చనిపోవడం వాస్తవమేనన్నారు. పూర్తిగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేధిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, ఉద్యానవన శాఖ అధికారి రెడ్డెయ్య, వ్యవసాయ సహాకులు ఇంతియాజ్, వాణి, రైతులు పాల్గొన్నారు.

ముంపు వాసుల సమస్యను పరిష్కరించండి

జమ్మలమడుగు : గండికోట ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు అధికారులు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులును ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కొరారు. సోమవారం ఆయన మొదటి విడత ముంపు గ్రామాల బాధితులతో కలిసి ఆర్డీఓతో మాట్లాడారు. గండికోట ముంపువాసులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. మొదటి రూ.6.75లక్షల పరిహారం తీసుకున్నారు. మిగిలిన రూ.3.25 లక్షల పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే ప్రస్తుతం విడుదల చేసిన లిస్టులో చాలా మంది పేర్లు లేకుండా ఉన్నాయని గతంలో పరిహారం వచ్చిన వారి పేర్లు సైతం ప్రస్తుతం లేకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారన్నారు. జాబితాలో గతంలో పరిహారం ఇచ్చిన వారందరికీ పరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ గండికోట ముంపువాసుల కోసం ప్రత్యేక కౌంటర్‌ను స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోనే ఏర్పాటు చేశామన్నారు. బాధితులు అన్ని ఆధారాలను అందజేయాలన్నారు. విచారించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం


సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదాన ప్రసాదాలను పంపిణీ చేశారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని అయ్యప్ప భక్తులకు సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జేసీఎస్ పట్టణ కన్వీనర్ పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో సుమారు 700 మంది అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,

ప్రారంభమైన కార్తీక మాసోత్సవం


పాలతల : ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వరస్వామి


పుష్పగిరిలో ప్రత్యేక అలంకరణలో సంతాన మల్లేశ్వరస్వామి


సింహాద్రిపురం : ప్రత్యేక అలంకరణలో భానుకోట సోమేశ్వరస్వామి

పులివెందుల టౌన్ : కార్తీక మాసోత్సవం సోమవారం నుంచి ప్రారంభమైంది. దీంతో శైవక్షేత్రాలు అందంగా ముస్తాబయ్యాయి. భక్తులు పెద్దసంఖ్యలో శివాలయాలకు చేరుకుని కార్తీక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి అందరికి దర్శనం కల్పించారు.

భానుకోటలో కార్తీక మాస పూజలు

సింహాద్రిపురం : మండలంలోని భానుకోట సోమేశ్వరస్వామి క్షేత్రంలో సోమవారం కార్తీక మాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారిని ఆలయ అర్చకులు బద్రి స్వామి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పుష్పగిరిలో భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు

వల్లూరు : పవిత్ర కార్తీక మాస మొదటి సోమవారం పుష్పగిరిలో పూజలను నిర్వహించారు. శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి, సంతాన మల్లేశ్వర, సాక్షి మల్లేశ్వర స్వామి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు. దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పుష్పగిరి గ్రామంలోని వైద్యనాథస్వామి, కామాక్షీదేవి, త్రికుటేశ్వర స్వామి, ఉమామహేశ్వరస్వామి , బీమేశ్వర, భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలను నిర్వహించారు.

పాలతలలో..

పెండ్లిమర్రి : పాలతల శైవ క్షేత్రంకు మొదటి కార్తీక సోమవారం భక్తులు తరలివచ్చారు. ఉదయం అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అవరణలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ చైర్మన్ నాగమల్లారెడ్డి, ఆలయ ఈఓ శ్రీనువాసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మల్లేశ్వరస్వామి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని కార్తీక మాసం సందర్భంగా అనిమెల సంగమేశ్వరాలయం, యు.రాజుపాలెం గ్రామంలోని రామలింగేశ్వరాలయం, ఎస్.పాలగిరిలోని భీమేశ్వరాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ శివాంజనేయరెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు.

కమలాపురంలో.

కమలాపురం : మండలంలో వెలసిన శివాలయాలు కార్తీక శోభను సంతరించు కున్నాయి. కార్తిక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకుని పట్టణంలోని పాతాళ సోమేశ్వరాలయంలో ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని టి.చదిపిరాళ్ల, గంగవరం, సంబటూరు, కుంట, కోగటం, మీరాపురం, రామాపురం, పెద్దచ్చెపలి, దాదిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. టి.చదిపిరాళ్లలో అన్నదానం నిర్వహించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు


కమలాపురంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ తులసమ్మ


ఎర్రగుంట్లలో విద్యార్థులకు బహుమతులను అందజేసిన జెడ్పీటీసీ బాలయ్య

పులివెందుల టౌన్ : పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వెంకటప్ప ఉన్నత పాఠశాల, సత్రంబడి ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయ అధికారి ఎస్.కిరణకుమార్ ఆధ్వర్యంలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి నాగాంజలి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ తులశమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు ముఖ్యంగా పత్రికలు, పుస్తకాలు, నవలలు చదువుతూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి, జెవీవీ జిల్లా నాయకులు సుజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్టీపీపీ డీఏవీ స్కూల్‌లో ముగింపు వేడుకలల్లో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మండేవర శ్రీనివాస్, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : వివిధ పోటీలలో గెలుపొందిన జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, మెయిన్ బజార్‌లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్థానిక శాఖ గ్రంథాలయ అధికారిణి వనజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎంఈఓ స్టాలిన్ ఐజాక్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ మాధవరావు ఏర్పాటు చేసిన గ్రంథాలయ ముగింపు సమావేశానికి ప్రిన్సిపాల్ యోగాంజనేయులు హాజరై మాట్లాడారు.